వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 28 డిసెంబరు, 2023



## పెండింగ్ లో ఉన్న చాలాన్లపై ప్రభుత్వం రాయితీ!

### వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలి : అడిషనల్ డీజీపీ శ్రీనివాసరావు

దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 27, వాహనాలపై చాలా పెండింగ్ లో ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడం జరిగింది ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు జనవరి 10లోపు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ లో ఉన్న వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీకి ప్రకటించడం జరిగింది ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇట్టి చాలాన్ డబ్బులు పెండింగ్ లో ఉన్న వాహనదారులు ఆన్లైన్ ద్వారానే పెండింగ్ చాలాన్ డబ్బులు చెల్లించాలని ఈ చాలన్ సిస్టం ద్వారా అన్ని పెండింగ్

చాలాన్ లు చెల్లించాలి ఆన్లైన్ అనగా ఫోన్ పే, పేటీఎం గూగుల్ పే వంటి సేవలు ఉపయోగించుకోవచ్చు లేదా మీసేవ లో చెల్లించవచ్చు తేదీ 10-1 -2024 వరకు ట్రాఫిక్ వరకు చాలాన్ లకు రాయితీ వర్తిస్తుందని ద్విచక్ర వాహనాలకు 80 శాతం రాయితీ ఆర్టీసీ బస్సులు ఆటోలకు తోపుడు బండ్లపై 90 శాతం రాయితీ నాలుగు చక్రాల వాహనాలకు లారీలకు భారీ వాహనాల కు 60 శాతం రాయితీ చెల్లింపులు అని ఆన్లైన్ ద్వారా చెల్లించుకోవాలి.

## ఇథినల్ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలి

భారీ ఎత్తున ధర్నా చేస్తున్న చుట్టుపక్కల గ్రామస్తులు
వామపక్షాలు ప్రజాసంఘాల డిమాండ్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 : నిర్మల్ జిల్లాలోని దిల్వార్పూర్ మండలంలో ఏర్పాటు చేయబోతున్న ఇత్తనల్ ఫ్యాక్టరీ ని వెంటనే రద్దు చేయాలని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ప్రజాసంఘాలు వామపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు ఇథినాల్ పరిశ్రమ వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇప్పటికే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిర్మించిన విత్తనల్ ఫ్యాక్టరీ వల్ల అక్కడి ప్రజలు అనేక దుష్ఫలితాలను ఎదుర్కొంటున్నారని ఈ పరిశ్రమ నిర్మాణం ఏర్పడితే చుట్టుపక్కల అనేక రకాల సమస్యలు ఏర్పడతాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ పరిశ్రమను వెదజల్లే కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చుట్టూ ఉన్న గ్రామాలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉండడం మూలంగా తమకు జీవనాధారంగా వస్తున్న పంట పొలాల మధ్య ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంతో భూమి సారం తగ్గిపోయి తీవ్రంగా నష్టాలు వస్తాయని ఫ్యాక్టరీ నుండి విడుదలయి రసాయనాల మూలంగా పశువులు లేదా

వన్యప్రాణులు తాగడం వల్ల అనారోగ్యానికి గురై చనిపోయే పరిస్థితి ఏర్పడుతుందని పచ్చని పొలాల మధ్య విషయాన్ని వెదజల్లే ఫ్యాక్టరీలు వద్దంటూ గత కొద్దిరోజులుగా ధర్నా చేస్తూ వస్తున్న గ్రామస్తులు నాయకులు మరోసారి తమ స్వరాన్ని వినిపించి పనిలో నిమగ్నమయ్యారు ఈ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు రైతులు ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు స్పందించి పోరాడాలని ఆ పరిశ్రమ రద్దు చేయించాలని కోరడం జరిగింది ఇప్పటికే పంజాబ్ లో నిర్మించినటువంటి ఇతను పరిశ్రమకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు పోరాడి ఆ పరిశ్రమను రద్దు చేయడం జరిగింది. అలాగే ఇక్కడ కూడా పంజాబ్ తరహా రైతులు స్ఫూర్తితో పోరాటం చేసి ఫ్యాక్టరీ రద్దీ. అయే విధంగా ముందడుగు వేయాలని కోరుతున్నారు ఈ పరిశ్రమ వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 'ప్రజా పాలన' పై ప్రజలకు అవగాహన కల్పించాలి..!

### నేటి నుండి జరిగే సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 27, ప్రభుత్వ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీలను అమలులో భాగంగా ప్రజా పాలనపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ కొత్త పుష్పలత- కిషన్ రెడ్డి, దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనిత - భూమిరెడ్డి లు అన్నారు, బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులు ప్రజా ప్రతినిధులతో సన్నక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా చేపట్టాలని వారు సూచించారు.

ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు నేటి నుంచి జరిగే గ్రామసభలను వార్డులో జరిగే సభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో దుబ్బాక తహసిల్దార్ వెంకటరెడ్డి , ఎంపీడీవో భాస్కర శర్మ, సిఐ మున్నూరు కృష్ణ ఎస్సై వి గంగరాజు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ సీనియర్ అసిస్టెంట్ రామస్వామి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అంగన్వాడీ వర్కర్లు ఆశ వర్కర్లు తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాకు విచ్చేసిన నూతన మంత్రి

### ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు అభిమానులు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసూరి అనసూయ అలియాస్ సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే భోజ్జు పటేల్ ను బొకేలను అందించి శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపినరు.ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఏ సేర్ప్ జేఏసీ నేతలు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ధనసురి అనసూయ సీతక్క ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా మొదటిసారిగా జిల్లా పర్యటనకు వచ్చిన సీతక్కను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మామ భొజ్జు పటేల్ ను బుధవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి సాంకేతిక శిక్షణ కేంద్రంలో ఆదిలాబాద్ డిఆర్డిఏ సేర్ప్ జేఏసీ నాయకులు ఉద్యోగులు కలిసి మంత్రివర్యులు సీతక్కను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ బొకేలను అందించి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఉద్యోగులందరూ మంత్రికి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ డి ఆర్ డి ఏ సెర్ప్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెల నెలకు జీతాలు సక్రమంగా వస్తున్నాయా లేవా గ్రామ సంఘాలలో పనిచేసే వివోలకు నెలకు వేతనాలు వస్తున్నాయా లేవా అడగడం జరిగింది గతంలో ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు వచ్చేవని అనే గత సంవత్సరం నుంచి ప్రతి నెల వేతనాలు 20 వరకు వస్తున్నాయని గ్రామ సంఘాల్లో పనిచేస్తే వివోఈలకు మూడు నెలల నుంచి ఆరు నెలలకు ఒకసారి జీతాలు వస్తున్నాయని ఉద్యోగులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన మంత్రి సీతక్క ఇక ముందు అలా జరగకుండా ప్రతి నెల తొందరగా జీతాలు వచ్చేలా కృషి చేస్తానని సేర్ప్ ఉద్యోగులకు మంత్రి సీతక్క హామీ ఇవ్వడం జరిగింది మంత్రి కలిసిన వారిలో జేఏసీ నాయకులు జాదవ్ శేశేరావు చే శుద్దోదన స్వామి బొజ్జ సంతోష్ కుమార్ గడ్డం రాజేంద్ర శేఖర్ ఎల్ టు యూనియన్ అధ్యక్షులు గంగన్న ఉద్యోగులు భగవాన్లు శ్రీనివాస్ ప్రసాద్ రాజ్ అనిల్ అడ్మిన్లు విజయ్ కుమార్ అనిల్ స్వామి తదితరులు ఉన్నారు.



## దత్తాత్రేయ ఉత్సవాలకు హాజరైన బోయినపల్లి వినోద్ కుమార్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 27: బోయినిపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న దత్తాత్రేయ ఉత్సవాలకు కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. బోయినపల్లి దత్త త్రేయ దర్శనానికి వచ్చిన వినోద్ కుమార్ కు బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.వేదపండితులు ఆశీర్వదించి స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెర పాక కొండయ్య, వైస్ ఎంపీపీ నాగయ్య, సర్పంచ్ అరేపల్లి లతరాజు, ఎంపీటీసీ ఈడుగు రాజేశ్వరీ స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగులతిరుపతి యాదవ్, డాక్టర్ అమిత్ కుమార్,మాజీ సర్పంచ్ నాగుల వసంత,నాగుల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి రక్త సహాయం చేసిన సహాయకుడు




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 : నిర్మల్ జిల్లా బైంసా పట్టణం సాక్షి ఆసుపత్రిలో. దేవిక అనే మహిళకు ఎర్ర రక్త కణాలు తక్కువ ఉండడంతో డాక్టర్ పద్మావతి సాక్షి హాస్పిటల్ నందు బి పాజిటివ్ రక్త కణాలు అవసరం ఉంది అని తెలుపడంతో గణేష్ అనే యువకుడు తన వంతు రక్తదానం చేయడానికి ఏరియాలో ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రానికి వచ్చి అమూల్యమైన రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు స్థానికులు గణేష్ నీ ప్రత్యేక అభినందనలు తెలిపారు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి అని అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం మహా గొప్ప దానమని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల్ సూత్రవే శ్రీకాంత్ శ్రీనివాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకారం శివారులో బైకు దగ్ధం.. బైకుపై వెళ్తుండగా వ్యాపించిన మంటలు



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం శివారులో పల్సర్ బైక్ కాలీ బూడిదయింది ఆకారం గ్రామానికి చెందిన కందునూరి రాకేష్ గౌడ్ తన పల్సర్ బైక్ పై ఆకారం నుండి మధ్యాహ్నం 3:30 నిమిషాలకు దుబ్బాకకు వెళుతుండగా బైకు ఇంజన్ నుంచి మంటలు వ్యాపించాయి.

అది గమనించిన మరో బైక్ ఈస్ట్ వెంటనే రాకేష్ గౌడ్ బైకు ఆపి కిందికి దుంకడంతో ప్రాణపాయం నుండి తప్పించుకున్నాడు రాకేష్ గౌడ్ తన బైకు పూర్తిగా కాలిపోయిందని వాపోయాడు.

సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్ పి ఫైర్ సిబ్బందిని మంటలు ఆపే ప్రయత్నం చేసినప్పటికీ బైకు అప్పటికి పూర్తిగా కాలిపోయింది అన్నారు తనను ప్రభుత్వం ఆదుకోవాలని బైకు బాధితులు కోరారు.

## వికసిత్ భారత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 : నిర్మల్ జిల్లాలోని సంకల్పం వికసిత భారతం కార్యక్రమం బాగంగా బైంసా మండలం ఇలేగావ్, గ్రామంలో వికసిత్ భారత్ సంపర్క అభియాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించడం జరిగింది. వారితో పాటు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు,రైతులు,మహిళలు మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




